



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

సోమవారం 01 సెప్టెంబర్ 2025

### ప్రకృతి విలయతాండవం భారీ నుండి అతి భారీ వర్షాలతో

# మెదక్ జిల్లాలో భారీ నష్టం

**11 మండలాల్లో వర్షాలు వరదలతో నష్టాలు**

**02 మండలాలు 300 మిల్లీమీటర్ల అత్యధిక వర్షపాతంతో వరద ప్రవాహంతో భారీ నష్టం**

**వరద నష్టం అంచనాలలో తలమునకులైన జిల్లా అధికారులు**

**రోడ్లు కల్వర్టులు, వంతెనలు చాలా ప్రాంతాలలో కోతకు గురైనవి**

**తాత్కాలిక మర మత్తులతో రవాణా ను పునరుద్ధరించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**



కలెక్టర్ పర్యటన సంబంధించిన మరిన్ని ఫోటో ఫీచర్స్ 7వ పేజీలో...

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట్ మండలంలో వరదల కోతలకు గురి అయిన వంతెనలు రోడ్లు, కల్వర్ట్ ల పరిశీలనలో కలెక్టర్ వెల్లడి.ప్రకృతి విలయతాండవంలో భారీ వర్షాలు వరదలతో జిల్లాలో పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని , రోడ్లు కల్వర్టులు, వంతెనలు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రవాణాను పునరుద్ధరించే దిశగా పటిష్ట చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. రామాయంపేట, నిజాంపేట్ మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ముందుగా రామాయంపేట నుండి సిద్దిపేట్ వెళ్లి జాతీయ రహదారి నిజాంపేట్ మండలం బ్రిడ్జ్ డామేజ్ ను పరిశీలించారు. అనంతరం,నిజాంపేట్ మండలం చల్మెడ గ్రామంలోని ప్రవాహానికి కొట్టుకపోయిన రెండు బ్రిడ్జిలను,నిజాంపేట్ నుండి నస్కల్ వెళ్లి దారిలో వరద ప్రవాహానికి కొట్టుకుపోయిన పురాతన బ్రిడ్జ్ లను రెవిన్యూ ఆర్ అండ్ బి అధికారులతో కలిసి

మిగతా 2 లో..

## అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తు ల ఆహ్వానం

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**



సిద్దిపేట రూరల్ మండలంలోని ఇరుకొడు మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ లో వంట చేసేందుకు రెండు అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రాఘవపూర్ కేజీబీవి స్పెషల్ ఆఫీసర్ జాలిగం హేమలత ఆదివారం తెలిపారు. ఏడవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండి, ఆసక్తి కలిగిన మహిళలు వారి నివాస సర్టిఫికెట్, ఆధార్ కార్డు లతో పాటు, సంబంధిత ధ్రువపత్రాలతో వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

## ఆరు లక్షల 66 వేల 6,66 పలికిన లడ్డు

**రామచంద్రాపురం మేజర్ న్యూస్**

మై హోమ్ అంకుర తెల్లాపూర్ లో గణేష్ లడ్డూ వేలంపాటలో గణేశు లడ్డును ఏ అభిషేక్ రెడ్డి, మల్లెపల్లి రాజేందర్ రెడ్డి రూపాయలు 6,66,666/- సొంతం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో మల్లేపల్లి బుచ్చిరెడ్డి ఫ్యాక్చర్ చైర్మన్ అధ్యక్షుడు దినేష్సభ్యులు రాధిక, నగేష్, కార్తీక్, శ్రీధర్, గణేష్, శ్రీశైలం, మల్లారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకటేష్, ఉష, తదితరులు పాల్గొని



# విధుల పట్ల నిర్లక్ష్యం వస్తే చర్యలు తప్పవు....

## జిల్లా కలెక్టర్ హైమావతి....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. ఆదివారం మద్దూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం తో పాటు మండలంలోని లద్నూర్ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్టాఫ్ నర్స్ సవిత అటెండర్ మాత్రమే విధుల్లో ఉన్నట్లు తెలిపారు. మెడికల్ ఆఫీసర్లు మహేందర్ అర్జున్ రాజ్ ఆప్తమాలజిస్ట్ భాస్కర్ రెడ్డి ల ఒపి రిజిస్టర్ తనిఖీ చేశారు. రిజిస్టార్ల నమోదు సరిగా లేనందున క్రమం తప్పకుండా విధులకు హాజరవుతున్నారా లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ ఆఫీసర్ రాసి ఓపి రిజిస్టర్ ఎవరికి అర్థం కాకుండా రాస్తే ఏం ఉద్యోగం చేస్తున్నట్లు డిఎం అండ్ హెచ్ ఓ రిజిస్టర్లు చూపించి కఠిన చర్యలు తీసుకుంటామని



మిగతా 2 లో..

## ప్రకృతి విలయతాండవం భారీ నుండి అతి భారీ వర్షాలు తో

# మెదక్ జిల్లాలో భారీ నష్టం

(మొదటి పేజీ తరువాయి..)

కలెక్టర్ పరిశీలించారు.రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలోని చెరువును మరియు పర్వతాపూర్ వెళ్లే దారిలో వరద ప్రభావానికి కొట్టుకుపోయిన బ్రిడ్జిని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు వరదలతో కోతకు గురి అయిన రోడ్లు, కల్వర్టులు వంతెనలను అధికారులతో కలిసి పరిశీలించి తాత్కాలిక మరమ్మత్తులతో రవాణాను పునరుద్ధరించే దిశగా అధికారులకు పలు సూచనలు సలహాలు అందించడం జరిగిందని తెలిపారు. పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి, ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో ఆయా శాఖల వారీగా జరిగిన నష్టాన్ని అంచనా వేస్తున్నారని చెప్పారు. తాత్కాలికంగా రవాణాను పునరుద్ధరించే దిశగా ముందుకు పోతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుతానికి తాత్కాలిక మరమ్మతులు చేసి , అనంతరం శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేందుకు నివేదికలు సిద్ధం చేసి అందించాలని సూచించినట్లు చెప్పారు. పంట నష్టానికి సంబంధించి కొన్నిచోట్ల పంట పొలాలు నీటిలో మునిగినవని కొన్ని ప్రాంతాలలో ఇసుక మేటలు వేసినవని, వ్యవసాయానికి సంబంధించి మండల వ్యవసాయ అధికారులు అంచనాలు వేస్తున్నారని అన్నారు. 130 గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడిందని యుద్ధ ప్రాతిపదికన అహర్నిశలు శ్రమించి విద్యుత్ను పునరుద్ధరించడం జరిగిందని చెప్పారు కొన్నిచోట్ల మిషన్ భగీరథ పైపులను కట్ ఆఫ్ అయిందని , త్రాగునీటి సౌకర్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మరమ్మతులు చేపట్టి తాగునీటికి ఇబ్బంది లేకుండా చూసామన్నారు. 50 సంవత్సరాల లో ఇంత పెద్ద ఎత్తున ప్రకృతి విలయతాండవం చూడలేదని గ్రామాల పెద్దలు చెప్పారన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ప్రకృతి విపత్తులు సంభవించిన దీటుగా ఎదుర్కొనేందుకు శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. కాట్రియాల చెరువును పరిశీలిస్తూ చెరువు కట్టను వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశించారు చెరువు కట్ట పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందు జాగ్రత్తగా పునరావాస కేంద్రాల్లో ఉంచడం జరిగిందన్నారు , కాట్రియాలనుండి పర్వతాపూర్ వెళ్లే రహదారి వరద ప్రవాహానికి వంతెన , విద్యుత్ వైర్లు కొట్టుకుపోవడం వల్ల పునరుద్ధరించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు.వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వ నుండి సహాయ సహకారాలు అందుతాయని ఆందోళన పడవద్దని వివరించారు. అన్ని శాఖల అధికారులకు సెలవులు రద్దు చేయడం జరిగిందని వరద సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్న అన్నారు. మూడు నాలుగు రోజుల్లో సాధారణ స్థితికి వచ్చే విధంగా చర్యలు చేపట్టామన్నారు. వరద ముంపు వెళ్లిపోలేదని మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాల వల్ల మంజీరాలు లక్ష క్యూసెక్కుల నీరు. చేరే అవకాశం ఉన్నందున మంజీరా పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ఎలాంటి విపత్తులు సంభవించిన సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగం ప్రజల రక్షణలో సిద్ధంగా ఉందన్నారు. సాహసాలు ఎవరు చేయవద్దని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట తాసిల్దార్ రజని, నిజాంపేట్ తాసిల్దార్ ఆర్ అండ్ బి ఈ.ఈ సర్దార్ సింగ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.









## దుర్గామాతకు రాజగోపురంలో పూజలు...

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల మన దుర్గామాత ఉత్సవ విగ్రహాన్ని ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాల మూలంగా గత రెండు వారాలుగా అమ్మవారి విగ్రహాన్ని రాజగోపాల్ లో ఉంచారు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని అక్కడే దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు ఎదురవకుండా ఆలయ సిబ్బంది చర్యలు చేపట్టారు. ఆలయం ముందు నీటి ప్రవాహం తగ్గాక ఆలయం పున ప్రారంభిస్తామని ఆలయ వర్గాలు వెల్లడించాయి

## ఛత్రపతి శివాజీ మహారాజ్ సేన ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**




వినాయక నవరాత్రులు పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ సేన ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సుమారు 2000 వేల మంది భక్తులు అన్నదానం కార్యక్రమం లో పాల్గొన్నారని సంఘ సభ్యులు తెలిపారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వస్తే చర్యలు తప్పవు....

(మొదటి పేజీ తరువాయి..)

హెచ్చరించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఆస్పత్రిలో జరుగుతున్న మేజర్ మైనర్ రిపేర్లు పై జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు నిలవకుండా పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు. అనంతరం మద్దూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి గ్రామాలలో పబ్లిష్ చేసిన ఓటర్ జాబితాపై అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు 40 కి పైగా వచ్చిన అభ్యంతరాలను తెలంగాణ స్టేట్ ఎలక్షన్ కమిషన్ పోర్టల్ లో అప్లోడ్ చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో వీధుల పట్ల ఏ ఒక్కరు నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, ఆపరేటర్ అనిల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ పై మరి బోధకులు, ఆయా, పోస్టుల మంజూరు.

**వట్పల్లి ,సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలం ,తెలంగాణ ప్రభుత్వము ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన విద్యా విధానంలో భాగంగా ,వట్టిపల్లి మండలంలోని మేడికుంద ఎంపీపీ ఎస్ .ఎం పి పి ఎస్ ఖాదిరాబాద్ పాఠశాల దాని పరిధిలోని సాయి పేట ఎంపీపీ ఎస్ ప్రీ ప్రైమరీ పాఠశాలలు మంజూరు అయినవని,ఎంఈఓ గోవింద్ రెడ్డి తెలియజేసినారు. ఈ పాఠశాలలో 2 టీచర్ పోస్టులు ,రెండు ఆయ పోస్టులు మంజూరు అయినవి. టీచరుకు, ఆయకు 10 నెలల గౌరవేతనంలభించును .టీచరుకు నెలకు రూ..8000 /.ఆయకు నెలకు 6000/. రూపాయలు గౌరవ వేతనం ఇవ్వబడును. 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాల లోపు వయస్సు ఉండాలి. టీచర్ కనీస విద్యార్హత ఇంటర్. ఆయా విద్యార్హత ఏడవ తరగతి, 1 .9 .25.నుండి.. 8. 9. 25వ తేదీలోగా ,ఎంఆర్సి ,వట్టిపల్లి కార్యాలయం నందు దరఖాస్తు చేసుకొనగలరు.

## గంగమ్మ ఒడికి గణపయ్య

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**



నవరాత్రి ఉత్సవాలలో భాగంగావినాయక చవితి పండుగను పురస్కారించుకొని గణపతి మండలాలను ఏర్పాటు చేశారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పూజలందుకున్న గణనాథునికి భక్తులు ఎంతో భక్తీ శ్రద్ధలతో జరుపుకున్నారు. ఆదివారం మండల పరిధిలోని రాయిపల్లి (డి) గ్రామంలో ఆట పాటలు, చిన్నారులు నృత్యాలు చేస్తూ అందరిని ఆకట్టుకున్నాయి. భక్తులు ఎంతో భక్తీ శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గణపయ్యకు గ్రామంలో ప్రధాన వీధుల గుండా అడుగడుగునా భక్తులు నీరాజనాలు పలుకుతూ గణపతి బొప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ గణపయ్య నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అధిక వర్షాల వలన కూరగాయల పంటలను కాపాడుకోవడం ఏలా?

**కొండాపూర్ మేజర్ న్యూస్**



అధిక వర్షాల వలన పంట పొలాలలో నీరు నిల్వ కుండా శిలీంద్ర వ్యాదులు సోకకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని కొండపూర్ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి శైలజ సూచించారు. పూలు, పండ్లు, కూరగాయలు, సుగంధద్రవ్యాలు తదితర ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులు నిలువ అధికంగా ఉన్న నీటిని కాలువల ద్వారా బయటకు పంపించే ఏర్పాటు చేయాలని వేరు కుళ్ళు , ఇతర తెగుళ్ళు వ్యాపించకుండా కాపర్ ఆక్సి క్లోరైడ్ 02 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. తెల్ల దోమ పురుగులు ఉధృతి కనిపిస్తే ఆకుల అడుగుభాగం కూడ తడిచే విదంగా ఇమిడో క్లోఫిడ్ 1 లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి తమలపాకు, టమాట వంటి ఏగబాకే పంటలకు సరైన ఊతమివ్వాలి. పోషకాల కోరుత రాకుండ 13 - 0- 45 10 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పంట పై పిచికారి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి దర్జి. రవిందర్ , వ్యవసాయ రైతులు పాల్గొన్నారు

## వినాయక మండపంలో ప్రత్యేక పూజలు

**సంగారెడ్డి నియోజకవర్గం మేజర్ న్యూస్.**

పట్టణం 30వ వార్డు అయ్యప్ప కాలనీలో కృష్ణ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గొల్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్, టౌన్ సీఐ రమేష్ పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు అనంతయ్య, అరుణ్ చారి, అఖిల్, తూరుపు ఆంజనేయులు, కృష్ణ, రాజు, నవీన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే యూత్ అసోసియేషన్ సభ్యులు సాయి కిరణ్, వంశీ, కోట కార్తీక్, విజయ్, వైద్యనాథ్, శ్రీపాద్, జాషన్, బాలాజీతో పాటు స్థానిక మహిళలు, యువకులు కూడా పాల్గొన్నారు.



# ఘనంగా క్రీడోత్సవం




**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

ఆదివారం నాడు హాకీ క్రీడాకారుడు, భారతదేశానికి ఒలంపిక్స్ లో గోల్డ్ మెడల్స్ తెచ్చి, దేశ జాతీయ జెండాను రెపరెపలాడించి, హాకీ మాంత్రికుడిగా, దేశ సైన్యంలో మేజర్ గా పని చేసిన గొప్ప మహనీయుని జయంతిని పురస్కరించుకొని, అమెచ్యూర్ వుషు అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా ముజీబ్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ నుండి, గాంధీ చౌక్ మీదుగా, ఆర్.ఎం. హెచ్ స్కూల్ వెనకాల నుండి స్థానిక ఈద్గా వరకు ర్యాలీని నిర్వహించడం అయినది తదనంతరం మైదానంలో క్రీడా పోటీలు నిర్వహించడమైనది, ఈ సందర్భంగా నిర్వాహకులు మన్సూర్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు కూడా ధ్యాన్ చంద్ లాగా ఎదగాలని ఏదో ఒక క్రీడలో రాణించాలని మనకు సదాశివపేట పట్టణంలో మంచి అనుభవకులైన క్రీడా కోచ్ లు ఉన్నారని వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ రిఫరీ , గ్రాండ్ మాస్టర్, ఎండి సాజిద్ , భవిత కళాశాల ప్రిన్సిపల్ బాలరాజ్ , షఫీ, రాఫె పటేల్, మాజీ కౌన్సిలర్ నసీరుద్దీన్, ఈద్గ కమిటీ సభ్యులు జలీల్ ,సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీరంగం రవి, %ణ్ఫీ×% జిల్లా కార్యదర్శి అనిల్ , సీనియర్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు కలాల్ శ్రీనివాస్ గౌడ్ , రామకృష్ణారెడ్డి, భాస్కర్, మహేష్, ఆనంద్ ,శ్రీధర్ ,శివ ,పవన్ ,ప్రవీణ్, కాసిం, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రత్నాకర్ రెడ్డి

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సదాశివపేట మండలంలోని ముబారక్పూర్ (ఎ) గ్రామంలో పి ఎ సి ఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి శివాజీ యూత్ వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆ భగవంతుని దయ వల్ల సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలు కూడా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కలిగి ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం..

**రామాయంపేట మేజర్ న్యూస్**

స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిజాంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజిరెడ్డి అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీ ఓటర్ జాబితా పోలింగ్ కేంద్రాల సంబంధించి వారికి సమావేశంలో వివరించారు. అలాగే ఓటర్ జాబితాలో అభ్యంతరాల సేకరణ నేటితో ముగియనుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## కొత్త రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్: 10 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డుల జారీని మళ్లీ ప్రారంభించి, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు అందజేస్తోందని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ తెలిపారు. ఇప్పటికే 90% కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తయిందని, ఈ నెల నుంచే కొత్త రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ ప్రారంభమవుతుందని చెప్పారు. రేషన్ కార్డు కేవలం బియ్యం కోసం కాకుండా ఆరోగ్యశ్రీ సహా పలు సంక్షేమ పథకాలకూ ఆధారమని గుర్తు చేశారు. మాజీ సీఎం వైయస్సార్ తరహాలోనే సీఎం రేవంత్ రెడ్డి కూడా పేదలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ప్రభుదాస్ పేర్కొన్నారు.

## ఉద్యమకారుడు, ప్రజాసేవకుడు ఆయిల్ రెడ్డి

**కొండాపూర్ మేజర్ న్యూస్**

హైదరాబాద్ నాంపల్లిలోని సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు యూనివర్సిటీలో ఆగస్టు 30,8 , 2025న ప్రముఖ ఉద్యమకారుడు, ప్రజాసేవకుడు ఆయిల్ రెడ్డి నరసింహారెడ్డికి గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రదానం చేయడం జరిగింది. ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా అందజేసిన గౌరవం మల్లేపల్లి గ్రామ ప్రజలకు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా మల్లేపల్లి యువత భాస్కర్, సుధాకర్ ఆధ్వర్యంలో యువత నరసింహారెడ్డిని ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. యువత మాట్లాడుతూ %-% "గ్రామాభివృద్ధి కోసం మహనీయుల విగ్రహాల ఏర్పాటు, పేదలకు పెళ్లిళ్లలో సహాయం, ఆసుపత్రులలో వైద్యసేవలు, పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నరసింహారెడ్డి ప్రజా సేవలో ఆదర్శంగా నిలిచారు. ఆయనకు లభించిన గౌరవం మా గ్రామానికి గౌరవం" అని పేర్కొన్నారు.



# నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఒక వరం



**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్**

సిఎం సహాయ నిధి నిరుపేదలకు ఒక గొప్ప వరం లాంటిది. అని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు మంత్రి దామోదర్ రాజనర్సింహా గారి ఆదేశాల మేరకు మండలంలోని నాగులపల్లి గ్రామానికి చెందిన అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్ మరియు సిహెచ్ యాదయ్య గారికి సీఎం సహాయనిది కింద మంజూరైన చెక్కను లబ్ధిదారునికి సిఎం సహాయనిధి చెక్కు మంజూరు కావడం జరిగింది ఈయొక్క చెక్కును ఆదివారం నాడు వారి గృహానికి వెళ్లి అందజేయడం జరిగింది అని తెలిపారు సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిది అనేది బడుగు బలహీన వర్గాల వారికి, నిరుపేద కుటుంబీకులకు ఎంతోచేయుతనిస్తుందన్నారు. అనారోగ్యంగా ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిది ఆపదలో ఉన్న వారికి ఆదుకుంటుంది అన్నారు. ఆరోగ్యం క్షీణించి ఆసుపత్రుల చుట్టూ తిరిగి ఆర్థికంగా బలహీన పడిన మాకు సిఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి ధన్యవాదాలు తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేశం, ఉప అధ్యక్షుడు విజయ్ కుమార్, కార్యదర్శి చాంద్ పాషా , యాదగిరి, వట్టిపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## గణనాధుని ఆశీస్సులు పొందిన యువ నాయకులు.. రుశ్వంత్ రెడ్డి



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన గణపయ్య మండపాలను, దర్శించుకొని ప్రత్యేక పూజలు, నిర్వహించిన, అమీన్ పూర్ మున్సిపల్ యువ నాయకులు రుశ్వంత్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ గణనాధుని, ఆశీస్సులతో ప్రజాసేవలో ముందుకు వెళ్తానని ఆయన తెలిపారు. పటాన్ చేరు నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గణనాథులను, కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా గణనాధుని, ఊరేగింపు సమయంలో, ప్రత్యేక జాగ్రత్తలు, తీసుకొని ఊరేగింపు, నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోపాల్, ప్రమోద్ రెడ్డి ,తలారి రాములు ,యూసుఫ్ ,తుమ్మల ప్రభాకర్ రెడ్డి ,తుమ్మల ప్రతాపరెడ్డి, మాధవరెడ్డి, మహేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి.

**తొగుట, ఆగస్టు 31: మేజర్ న్యూస్**



విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి చెందిన ఘటన తొగుట మండలం చందాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థాని కులు తెలిపిన వివరాల ప్రకారం చందాపూర్ గ్రామానికి చెందిన చంద నర్సయ్య వాగు పెద్ద మత్తడి వద్ద పొలానికి నీరు పెట్టడానికి వెళ్లి మోటార్ అన్ చేసే సమయంలో ప్రమాదవశాస్తూ కరెంట్ షాక్ తగిలి రైతు అక్కడికక్కడే మృతి చెందాడు.

## మాజీ ఏడుపాయల చైర్మన్ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే...



**పాపన్నపేట మేజర్ న్యూస్:**

ఏడుపాయల మాజీ చైర్మన్ నరసింహ గౌడ్ కుటుంబాన్ని మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదివారం నాగసానిపల్లిలో పరామర్శించారు. ఇటీవల నరసింహా గౌడ్ తల్లి మాజీ సర్పంచ్ భూదేవి మృతి చెందిన విషయం తెలుసుకొని ఆయన వారి ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నా ఆవుల రాజిరెడ్డి:

**కొల్చారం మేజర్ న్యూస్**



మెదక్ జిల్లా కొల్చారం మండలం గ్రామాల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి కొల్చారంలోని చత్రపతి శివాజీ గణేష్ మండలి వారు కొల్చారం లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి అక్కడ పూజలు నిర్వహించడం జరిగింది అనంతరం రంగంపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన నక్షత్రం ఫ్యామిలీ రెస్టారెంట్ ను సందర్శించి కొబ్బరికాయ కొట్టి ఘనంగా పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ . కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కిష్టాపూర్ గ్రామానికి చెందిన నవీన్ కుమార్ రంగంపేట గ్రామానికి చెందిన శ్రీనివాస్ లు ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆవుల రాజిరెడ్డి కి కొల్చారం పార్టీ అధ్యక్షులు నగలగారి మల్లేశం గౌడ్ లను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకట్ గౌడ్ (గజిని) సీనియర్ నాయకుడు దేవన్న గారి శేఖర్ పొతంశెట్టిపల్లి తాజా మాజీ సర్పంచ్ నర్సింలు గంగసాని మహేశ్వర్ రెడ్డి అప్పాజీపల్లి పహద్ పాషా వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గణపతి పూజలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో విగ్నేశ్వర భగవాన్ పూజలో పాల్గొనీ ఆశీస్సులు తీసుకొని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతుని కోరుకొని అన్నప్రసాదం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అలాగే నారాయణఖేడ్ మండలం ర్యాకల్ గ్రామంలో వినాయక పూజ మరియు అన్నప్రాసదాం కార్యక్రమంలో పాల్గొని భక్తుల వడ్డించినా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ గణనత్తుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని వేడుకోనీ గ్రామం ప్రజలకు నేతలకు వినాయక మండపం నిర్వాహకులకి కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి మాజీ సర్పంచ్ విఠల్ రావ్ పాటిల్ గోవింద్ రావ్ నారాయణ్ రావ్ ఆకాష్ జైపాల్ చంద్రకాంత్ రాజన్న యాదవ్ రాంరెడ్డి జైపాల్ యాదవ్ ఉపసర్పంచ్ వెంకట్ రెడ్డి సంగారెడ్డి నారాయణ తుకారాం దత్తు బీ.రాజు సంగారెడ్డి అంజన్న మైపాల్ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సంగారెడ్డి నియోజకవర్గం మేజర్ న్యూస్.**




జిల్లాలో ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన 59 పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో ఇన్స్ట్రక్టర్ మరియు ఆయా ఉద్యోగాల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) వెంకటేశ్వర్లు తెలిపారు. ఇన్స్ట్రక్టర్ ఉద్యోగాలకు ఇంటర్మీడియట్ అర్హత, ఆయా ఉద్యోగాలకు కనీసం 7వ తరగతి విద్యార్హత కలిగి ఉండాలని చెప్పారు. స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెంబర్ 8వ తేదీలోగా సంబంధిత ఎంఈఓ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించుకోవాలని డీఈఓ సూచించారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారుకు అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



**నిజాంపేట్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండలం టిక్యా నాయక్ తండాకు చెందిన రేణుక మూడ్ మూడ్ తుకారాం హాస్పిటల్ వైద్య ఖర్చుల కొరకు సీఎంఆర్ఎఫ్ 23,000 రూపాయల చెక్కును ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆదేశాలు మేరకు లబ్ధిదారుకు ఆదివారం అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ నాయకుడు చందర్ నాయక్.తుకారం నాయక్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ నర్సిములు బీ.రాజు తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ జడ్పిటిసి బాల్ రెడ్డి అన్నారు. ఆదివారం కాలనీలో పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ అభివృద్ధికి అన్ని విధాల అండగా ఉండి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనను కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రత్నం, కాలనీ మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా నిమజ్జన ఏర్పాట్లు

## బొల్లారం మున్సిపల్ కమిషనర్ బి.కిషన్

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపల్ పరిధిలోని మాధవాని కుంట ను మున్సిపల్ కమిషనర్ బి. కిషన్ ఆదివారం సందర్శించారు. ఈ మేరకు గణేష్ నిమజ్జన ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గణేష్ నిమజ్జన ఏర్పాట్ల సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. విద్యుత్, పోలీస్, వైద్య సిబ్బందిని నిమజ్జన ఏర్పాట్ల సందర్భంగా వారి సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. మాధవాని కుంట వద్ద 28 లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిమజ్జనానికి ఒక క్రేన్ వాడుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ సిబ్బంది గణనాథుల నిమజ్జనంలో పాల్గొంటారన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు అనుక్షణం పర్యవేక్షణ ఉంటుందన్నారు. ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమానికి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వాహకులు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.



# రక్త దానం చేసి మానవత్వం చాటుకున్నా "కిషోర్, ఇందూరి పాండును సన్మానం చేసిన బంగారు కృష్ణ





**సంగారెడ్డి నియోజకవర్గం మేజర్ న్యూస్.**

సంగారెడ్డి ప్రైవేట్ అస్పత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాలుడికి అత్యవసరంగా రక్త దానం చేసి మానవత్వం చాటుకున్నారు సంగారెడ్డి కలెక్టరేట్ రెవిన్యూ ఉద్యోగి సీనియర్ అసిస్టెంట్ బి. కిషోర్ మరియు సంగారెడ్డి పట్టణానికి చెందిన ఇందూరి పాండును సంగారెడ్డి బ్లడ్ డోనార్స్ క్లబ్ అధ్యక్షుడు బంగారు కృష్ణ సన్మానించారు. ఈ సందర్భంగా బ్లడ్ డోనార్స్ క్లబ్ అధ్యక్షుడు బంగారు కృష్ణ మాట్లాడుతూ బీపీ, షుగర్, అనారోగ్య సమస్యలు లేని వారు 18 సంవత్సరాలనుండి 60 సంవత్సరాల వరకు ఎవ్వరైనా రక్త దానం చేయడానికి అర్హులు అని అన్నారు..అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వారికి రక్త దానం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. .చాలా మంది రక్త దానం చేస్తే ఎక్కడ బలహీన పడుతాము అని అనుకుంటారు కానీ ఆరోగ్యంగా ఉన్నా ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒక్కసారి రక్త దానం చేస్తే మరింత ఆరోగ్యం ఉంటారు అన్నారు.. రక్త దానం చేసి ప్రాణ దాతగా నిలిచినా కిషోర్, ఇందూరి పాండు కు కుటుంబ సభ్యులు విగ్నేష్, రాహుల్ , చింతల సాయి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు ...

# వినాయక పూజ, అన్నదాన కార్యక్రమం

**కొండాపూర్ మేజర్ న్యూస్**



కొండాపూర్ మండలంలోని అనంతసాగర్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ రేణుక ప్రభాకర్ వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నిర్వాకులు వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సేవ చేసే అవకాశం ఎల్లప్పుడూ కలగాలని, వినాయకుడి ఆశీస్సులతో అందరికీ సుఖశాంతులు కలగాలని ఆకాంక్షించారు.

# ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

శ్రీనివాస నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి ఇందులో భాగంగా ఆదివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్ ప్రధాన కార్యదర్శి రవీందర్ కోశాధికారి రమేష్ నాయక్ మరియు మాణిక్ రావు, గౌరవాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , పి.రమేష్ విఠల్ రెడ్డి, లక్ష్మణ్ సింగ్, వెంకటేష్ వసురాం ,శ్రీకాంత్ ,భవాని శంకర్ ,బక్కన,రవి ,వినోద్ ప్రవీణ్ కుమార్ సతీష్ అంతా కలిసి అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా ఏర్పాటు చేయడం జరిగింది కార్యక్రమంలో 33వ వార్డు మాజీ కౌన్సిలర్ నాగరాజు ముఖ్యఅతిథిగా విచ్చేశారు

# సీఎం సహాయనిది చెక్కు అందజేత

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక సహాయంగా సీఎంఆర్ఎఫ్ చెక్కునులను మంత్రి దామోదర రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు పల్వట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరారెడ్డి గారి ఆధ్వర్యంలో మండలంలోని పల్వట్ల గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఎన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ స్పందన ,సిహెచ్ యాదయ్య, మంజూరైన సీఎం సహా యనిది చెక్కులను అందించారు సీఎం సహాయనిధి చెక్కులను ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.వీరారెడ్డి గారి ఆధ్వర్యంలో పల్వట్ల గ్రామానికి చెందిన లబ్ధిదారులకు .శ్రీనివాస్ రెడ్డీ,.స్పందన,.జీవన్ యాదయ్య సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కునులను అందించారు. మాజీ సర్పంచ్ .రాఘవేందర్, శ్రీనివాస్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు కే. రవీందర్ కళ్యాణ్,.రాజు, అసిఫ్,.అభిలాష్ రెడ్డీ పాల్గొన్నారు...

# సంగారెడ్డి జిల్లా హెడ్ క్వార్టర్ లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల ప్రచారంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి తల్లి పైన అనుచిత వ్యాఖ్యలు, అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడినందుకు నిరసనగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి గారి ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు గారు. జిల్లా ఉపాధ్యక్షులు రాములు యాదవ్ గారు. రాజశేఖర్ ఉపాధ్యక్షులు ముత్తిరెడ్డి గారు. బీజేవైఎం నాయకులు నరేన్ దేశ్ పాండే. పవన్. నవీన్., గిరిధర్ ప్రశాంత్, మోహన్. శ్రీకాంత్. హర్షవర్ధన్. సాయి రెడ్డి. లావణ్య యాదవ్. శ్రీనివాస్ నాగరాజ్ వాసు. విజయ్ ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు

# అన్నప్రసాద వితరణ

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి పట్టణం బైపాస్ లోని సంతోష్ నగర్ కాలనీలో శ్రీ పోచమ్మ దేవాలయం దగ్గర వినాయక మండపంలో గణ నాధునికి %ుచీ+ూ% జిల్లా కార్యదర్శి వి రవి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.. పూజా కార్యక్రమంలో కాలనిలోని కుటుంబ సభ్యులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు... ముఖ్యంగా కాలనీ కమిటీసభ్యులు టిఎన్జిఎస్ జిల్లా కార్యదర్శి వి.రవి ఈరోజు అన్నదానం ఏర్పాటు చేసినందుకు కాలని తరపున వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.. ఈకార్యక్రమంలో జి.శ్రీనివాస్ ఎం.రాజు రమేష్ రాజశేఖర్ అనిల్ ఎల్.రాజు వెంకటేశం సాయి శ్రీకాంత్ హరీష్ బి.శ్రీకాంత్, ఆనంద్ మరియు చందన లలితా పద్మ కవిత లత హేమలత చంద్రకళ నాగమణి మమత మరియు కాలనీ వాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు...



## కొల్చారం సొసైటీలో మాయమైన

# యూరియా బస్తాలు

## -సొసైటీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఏవో ఏఈఓ



**కొల్చారం మేజర్ న్యూస్**

మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలోని సొసైటీ సహాయ సహకార సంఘంలో మాయమైన యూరియా బస్తాలు గత కొన్ని రోజులుగా కొల్చారం మండల వ్యాప్తంగా రైతులు యూరియా గురించి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యం కొల్చారం సొసైటీ సహకార సంఘానికి 500 బస్తాల యూరియా రావడం జరిగింది కొల్చారం పోతంశెట్టిపల్లి రైతు వేదికలో 150 మందికి యూరియా బస్తాల సంబంధించి టోకెన్లు ఇవ్వడం జరిగింది కానీ కొల్చారం సొసైటీ సిబ్బంది రైతు వేదికలు లో 130 మందికి డబ్బులు తీసుకుని బిల్లులు ఇవ్వడం జరిగింది బిల్లులు తీసుకున్న రైతులు సొసైటీ కార్యాలయానికి వచ్చి యూరియా బస్తాలు తీసుకు వెళ్దామని వచ్చేసరికి కొంతమందికి మాత్రమే యూరియా అందింది దీనికి తోడు డబ్బులు ఇచ్చి బిల్లు తీసుకున్న కొల్చారం మండల హంసానిపల్లి గ్రామస్తులైన బేగరి శ్రీనివాస్ లక్ష్మణరావు మిగతా కొంతమంది రైతులకు టోకెన్లు 147 148 150 టోకెన్లు ఉన్నప్పటికీ యూరియా మాత్రం ఇవ్వలేకపోయినా సొసైటీ సిబ్బంది ఇంచుమించు 210 బస్తాల యూరియా మాయమైనట్లు రైతులు ఆందోళనకు దిగడంతో అక్కడికి చేరుకున్న ఏవో శ్వేత కుమారి ఏఈఓ నిరోషా అక్కడికి చేరుకొని సొసైటీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి యూరియా మసాలా వివరాలు తెలుపాలని ఆగ్రహం వ్యక్తం చేశారు సొసైటీ సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేలు చెల్లించాలి...

## మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి.

**పాపన్నపేట మేజర్ న్యూస్**

ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25వేల రూపాయల చొప్పున, ప్రాణాలు కోల్పోయిన వారికి 25 లక్షల చొప్పున చెల్లించాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, ఈ మేరకు మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి తో కలిసి పాపన్నపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వరదల వల్ల దెబ్బతిన్న పొలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా వరదల వల్ల ఇరువురు ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు, వరదల్లో చిక్కుకొని విద్యుత్ స్తంభాలపై ఉండి నాలుగు గంటల పాటు ఆర్త నాదాలు చేసిన వారిని రాష్ట్ర ప్రభుత్వం రక్షించలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రభుత్వం హెలికాప్టర్ పంపి ఉంటే వారి ప్రాణాలు దక్కేవి అన్నారు. పాపన్నపేట మండల పరిధిలో చాలా గ్రామాల్లో రైతులు పంట నష్టపోయారని, అలాగే రోడ్లు బ్రిడ్జిలు తెగిపోయాయని, ఇంత మటుకు తాసిల్దార్ కానీ ఏ ఈలు కానీ ఇతర అధికారులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు, రుణమాఫీ కేవలం 40 శాతం చేసి చేతులు దులుపుకున్నారని, రైతుబంధు సైతం నామమాత్రంగా వేశారని, రైతులకు యూరియా కూడా అందించలేని దీన స్థితిలో ప్రభుత్వం ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా సంఘటన స్థలాలకు వెళ్లి సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని, ప్రభుత్వం రైతులకు ఎంత నష్టపరిహారం అందిస్తుందో వెంటనే ప్రకటన విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు ఎల్లాపూర్ ఆరేపల్లి కుర్తివాడ మిన్పూర్ ముద్దాపూర్ రామతీర్థం తదితర గ్రామాల్లో పంట నష్టపోయిన పొలాలను పరిశీలించి రైతులను పరామర్శించారు. వారి వెంట మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షు లు కుమ్మరి జగన్, సోములు, లింగారెడ్డి, కుబేరుడు,బాబా గౌడ్, కిష్టా గౌడ్, సంజీవరెడ్డి , బ్రహ్మం, ఆంటోనీ, సాయి రెడ్డి, తదితర నాయకులతోపాటు రైతులు ఉన్నారు.



## రాహుల్ గాంధీ చిత్రపటం దగ్ధం



**నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బిజెపి నర్సాపూర్ అసెంబ్లీ శాఖ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఆదివారం నర్సాపూర్ చౌరస్తాలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చిత్రపటాన్ని దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రచార యాత్ర కార్యక్రమంలో భాగంగా దర్భాంగా లో ఆయన భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ తల్లి గారి పైన అసభ్యకరమైన పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేశాడని మండిపడ్డారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్, బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చేష్ యాదవ్ రాష్ట్ర నాయకులు పెద్ద రమేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి బాలరాజు, మాజీ కౌన్సిలర్ రాజేందర్, యాదగిరి, ఎర్ర గొల్ల రమేష్ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ .రమణారావు, జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, మండల అధ్యక్షులు నీలి నాగేష్,పట్టణ అధ్యక్షులు చంద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘసాని్న రాజు, రాంరెడ్డి, మండల ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు మహేందర్ గౌడ్, పట్టణ ఎస్టీ మోర్చా అధ్యక్షులు బబ్బూరి కృష్ణ, మండల నాయకులు నాగేష్ గౌడ్ యాదగిరి బూత్ అధ్యక్షులు,శ్రీనివాస్ నర్సింలు, రాజు, బీజేవైఎం నాయకులు అరవింద్ వాల్ దాస్, శ్యామ్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ శ్రీధర్, పూర్ణ చందర్ ప్రదీప్ మనోజ్ సిద్ధార్థ బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రాయిలాపూర్ నివాసి రాయారావు విశ్వేశ్వర రావు కు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు .....

**రామాయంపేట మేజర్ న్యూస్**



రామాయంపేట మండలం లోని రాయిలాపురం గ్రామానికి చెందిన పాటల రచయిత, స్వరకర్త, గాయకుడు రాయారావు విశ్వేశ్వర రావుకు అరుదైన గౌరవం దక్కింది. 2019 నుండి 2025 వరకు ప్రతి సంవత్సరం అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహం గురించి పాటలు రాయడం మరియు కంపోజ్ చేయడం ద్వారా అద్భుతమైన ఘనత ను విశ్వేశ్వరరావు సాధించారు.ఇంటర్ నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లండన్ సంస్థ వారు అతని ప్రతిభను గుర్తించి ధ్రువీకరణ పత్రం అందించారు. స్నేహితుల రోజున ప్రతిఏటా స్వీయ రచనతో పాటు స్వరకల్పన చేసి ప్రతి పాటను తగిన వీడియో చేసి vishuయూ ట్యూబ్ ఛానెల్ లో రిలీజ్ చేసిన ఏకైక వ్యక్తిగా ఈ రికార్డ్ ను వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు చేశారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, హాస్యబ్రహ్మ డాక్టర్ శంకర్ నారాయణ ఆర్. వేణుగోపాలరావు చిత్రంలో ఉన్నారు.అయితే విశ్వేశ్వర రావు కు వండర్ బుక్ రికార్డు లో చోటు దక్కడం పట్ల ప్రముఖ సీనియర్ జర్నలిస్టు దోర్బల బాల శేఖర శర్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.జి శ్రీనివాస శర్మ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

### ప్రకృతి విలయతాండవం భారీ నుండి అతి భారీ వర్షాలు తో

# మెదక్ జిల్లాలో భారీ నష్టం







## డాక్టరేట్ అవార్డు పొందిన నరసింహారెడ్డికి సన్మానం.

**బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి, సిరిగిరి కృష్ణమూర్తి.**



**కొండాపూర్ మేజర్ న్యూస్**

ఉద్యమకారుడు ప్రజాసేవకుడు ఆయిల్ రెడ్డి నరసింహారెడ్డికి గౌరవ డాక్టరేట్ అవార్డు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నుండి ఘన సత్కారం పొందిన డాక్టర్ నరసింహారెడ్డికి బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి ఘనంగా శాలువాతో సన్మానించి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లేపల్లి గ్రామానికి డాక్టర్ రేట్ అవార్డు రావడం చాలా సంతోషకరమని అన్నారు. ఆయన వెంట తన మిత్రులు ఉన్నారు.

## విబిఆర్ లేక్ వ్యూ లో లడ్డు 4.86 లక్షలు

### మహిళల లడ్డు 2.71 లక్షలు
### పురుషుల లడ్డు 2.15 లక్షలు

**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో గల విబిఆర్ లేక్ వ్యూ అపార్ట్మెంట్లో రెండు లడ్డు ఏ4.86 లక్షలకు వేలం పాట పోయింది. మహిళల లడ్డును వినోద సంగమేశ్ పాటిల్ రూ: 2.71 లక్షలకు దక్కించుకున్నారు. పురుషుల లడ్డును మైపాల్ రెడ్డి అండ్ మాణిక్ రెడ్డి బ్రదర్స్ రూ: 2.15 లక్షలకు వేలం పాటలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ అధ్యక్షులు మాణిక్ రెడ్డి మాట్లాడుతూ తమ వివిఆర్ లేక్ వ్యూ అపార్ట్మెంట్లో ఈ సంవత్సరం వినాయక చవితి వేడుకలు మొదటిసారి అంగరంగ వైభవంగా అందరి సహాయ సహకారాలతో నిర్వహించామని అన్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, ప్రత్యేక పూజలు, అన్నదానాలు, కోలాటాలు వంటి కార్యక్రమాలను నిర్వహించి వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా చేశామని తెలిపారు. ముఖ్యంగా చివరి రోజు ఆదివారం లడ్డూ వేలం నిర్వహించి వినాయకుని నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు సంగమేష్ పాటిల్, ప్రమోద్, తిమ్మారెడ్డి, రమేష్, ప్రభాకర్ రెడ్డి, బాబురావు, ఎల్లయ్య గౌడ్, శివ శంకర్ రెడ్డి, ఆర్కే చౌదరి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

కొల్చారం మేజర్ న్యూస్



మెదక్ జిల్లా కొల్చారంద మండలం బిజెపి నాయకులు ప్రధాన రహదారి 765 డి పై రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల అధికార యాత్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా దర్భంగాలో జరిగిన ప్రచారంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ తల్లి పైన అనుచిత వ్యాఖ్యలు, అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడినందుకు నిరసనగా బిజెపి రాహుల్ గాంధీ చేసిన వాక్యాలు సరికాదని రాహుల్ గాంధీ డౌన్ డౌన్ కాంగ్రెస్ పార్టీ డౌన్ డౌన్ అంటూ బిజెపి కొల్చారం మండలం శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఘనపూర్ హరీష్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పల్లె రవికాంత్, బిజెపి మండల ఉపాధ్యక్షు లు రవి గౌడ్ , బిజెపి జిల్లా నాయకులు పాల్వంచ రాజేందర్ గౌడ, బిజెపి చిన్న ఘన్పూర్ బూత్ అధ్యక్షులు మహేశ్, రాంపూర్ బూతు అధ్యక్షుడు కృష్ణ, బూతు అధ్యక్షులు సంతోష్ కుమార్, భారతీయ జనతా యువమోర్చా నాయకులు అరుణ్ గౌడ, మహేష్ యాదవ, బిజెపి మండ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, తమ్మలి సంతోష్ కుమార్ వెంకటాపూర్ యాదగిరి పాల్గొనడం జరిగింది.



# మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు



మునిపల్లి సూర్య మేజర్ న్యూస్:

కాంగ్రెస్ ప్రభుత్వం లో అభివృద్ధి జరగడం లేదని శనివారం నాడు ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ చేసిన వ్యాఖ్యలను ఆదివారం నాడు మండలంలోని బుధేరా చౌరస్తాలో రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, మాజీ ఎంపీటీసీ పాండు తదితరులు స్థానిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లలో మండలంలో ఇప్పుడు వరకు 70 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు మంత్రి దామోదర రాజనర్సింహ శంకుస్థాపన చేసి ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పనులను త్వరలోనే ప్రారంభించినట్టు వారు తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం లో అభివృద్ధి జరగడం లేదని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆరోపణలు చేయడం సరికాదని వారు అన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో మండలం అభివృద్ధి లో ముందుకు సాగుతుందని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం లో అభివృద్ధి జరగడం లేదు.. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ చెప్పడం ఆస్యస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఇటీవల మంజూరైన 70 కోట్ల నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వెంకట్ రాములు, మక్సు ద్ , రుద్రకృష్ణ, రహీం, శంకరయ్య, సంగన్న, నారాయణ పాల్గొన్నారు.

## పలు వినాయక మండపాల వద్ద అన్న ప్రసాద వితరణ..



పెదశంకరంపేట్.. మేజర్ న్యూస్

వినాయక నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని ఆదివారం పెద్ద శంకరంపేటలో పలు వినాయక మంటపాల వద్ద నిర్వాహకులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.. తిరుమలాపూర్ లోని సిద్ధి వినాయక యూత్ వినాయక మంటపం ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణల మధ్య సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.. హాయ్ వినాయక మండపాలలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అధిక సంఖ్యలో మహిళలు యువకులు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. అయ్యా వినాయక మండపాలు వివాహకులు భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు..

## అధికారులు పార్టీలకతీతంగా పని చేయాలి

మునిపల్లి సూర్య మేజర్ న్యూస్:



అధికారులు పార్టీలకతీతంగా పనిచేయాలి తప్ప.. అధికారులు అధికార అధికార పార్టీ నాయకులకు తొత్తుగా పని చేయవద్దని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్ అన్నారు. మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామ శివారులో గల పీఎస్ఆర్ ఫామ్ హౌస్ అక్రమంగా నిర్మించాలని శనివారం నాడు గ్రామపంచాయతీ కార్యదర్శి నోటీసులు జారీ చేయడంపై ఆయన స్పందించారు. మండలంలోని పోల్కంపల్లి గ్రామ శివారులో 18 ఏళ్ల క్రితం పట్టా భూమిని కొనుగోలు చేయడం జరిగిందని అందులో 100 గజాల ఏరియాలో సీసీతో స్లాబ్ యాబై రేకుల తో నిర్మాణం చేశానని తెలిపారు. ఇదే కాకుండా పదహారేళ్ల క్రితం సింగిల్ ఫేస్ విద్యుత్ సప్లై ప్రభుత్వ అధికారుల అనుమతితో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే ఇదే ఫామ్ హౌస్ లో 10 గుంటల భూమిని నాన్ అగ్రికల్చర్ చేయడం జరిగిందని తెలిపారు. రాజకీయంగా తనను ఎదురుకోలేక అక్రమ ఫామ్ హౌస్ అంటూ కాంగ్రెస్ నాయకుల ఒత్తిడితో అధికారులు నోటీసులు అందించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మండలంలో తన ఒక్క ఫామ్ హౌస్ మాత్రమే ఉందా.. ఇంకా ఎక్కడ లేవా అని ఆయన అధికారులను ప్రశ్నించారు. అధికారులు వ్యవహరిస్తున్న తీరుపట్ల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని మాజీ జెడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్ తెలిపారు.

## ఘనంగా ప్రతిభ స్కూల్ ఇ కో ఫ్రెండ్లీ గణేశా నిమజ్జనోత్సవం

జిన్నారం మేజర్ న్యూస్:



జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని ప్రతిభ విద్యానికేతన్ హైస్కూల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ నేతృత్వంలో గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనం ఉత్సవ కార్యక్రమం విద్యార్థులు అధ్యాపక బృందం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో గణపయ్యకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ మాట్లాడుతూ పండుగలు భారతీయ సంస్కృతి చరిత్ర వారసత్వానికి ప్రతిబింబాలన్నారు. గణపతి బప్పా మోరియా అగిలే బరస్ కు జల్దీ ఆవో అంటూ గణపతి నిమజ్జోత్సవం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ సార శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థి బృందం పాల్గొన్నారు.



## ఎస్ జి ఎఫ్ క్రీడలపై నేడు జిన్నారంలో సమావేశం

జిన్నారం మేజర్ న్యూస్:

జిన్నారం మున్సిపల్ కేంద్ర శివారులోని గిరిజన గురుకుల పాఠశాల మైదానంలో ఈ నెల 2,3,4 తేదీల్లో ఎస్ జి ఎఫ్ క్రీడలను నిర్వహించనున్నట్లు ఇన్చార్జి ఎంఈఓ కుమారస్వామి తెలిపారు. ఈ క్రీడలను పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు 1 1, 2009 తరువాతనే జన్మించిన వారై ఉండాలన్నారు. అండర్ 17 విభాగంలో బాలురు బాలికలకు కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహిస్తామన్నారు. క్రీడలకు సంబంధించి నేడు ఎంఆర్సి కార్యాలయంలో హెచ్ఎంలు పీటి లతో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ పేర్కొన్నారు.